# సంస్కృతీ ఉత్సవ్ - 2025

## 2025 నవంబర్ 28,29,30 తేదీలలో

వేదిక: శ్రీ సకలకార్యసిద్ధి మరకత హనుమాన్ మందిర్, ఆకొండి గోపాలకృష్ణమూర్తి ప్రాంగణము,
యర్రమిల్లి వారి వీధి, అమలాపురం, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా - 533201, ఆంధ్రప్రదేశ్.
9885450524, 8106576555

# సంస్కృతీ ఉత్సవ్ 2025 విభాగములు మరియు పోటీల వివరములు

## విభాగములు

| | |
|---|---|
| సబ్ జూనియర్స్ - 1 | నర్సరీ - 2 వ తరగతి |
| సబ్ జూనియర్స్ - 2 | 3,4,5 తరగతులు |
| జూనియర్స్ - 1 | 6,7,8 తరగతులు |
| జూనియర్స్ - 2 | 9,10 తరగతులు |
| సీనియర్స్ | ఇంటర్, డిప్లొమా తరగతులు |
| సూపర్ సీనియర్స్ | డిగ్రీ, పిజి, ఇంజనీరింగ్ తరగతులు |

## హనుమాన్ మందిర్ వేదిక వద్ద

| | |
|---|---|
| భగవద్గీత | - అన్ని విభాగముల వారికి |
| జనగణమన పూర్తి గేయం | - అన్ని విభాగముల వారికి |
| వినుడు వినుడు రామాయణ గాథ | - 6,7,8,9,10 తరగతుల వారికి |
| పద్యాలు | - నర్సరీ - 2 వ తరగతి |
| వక్తృత్వం | - ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్, పి.జి తరగతుల వారికి |
| పురాణపాత్రలు వేషధారణ | - 3,4,5 తరగతుల వారికి |
| విచిత్ర వేషధారణ | - నర్సరీ - 2 వ తరగతి |
| భారతీయ విజ్ఞాన వైభవం పై వ్రాత పరీక్ష | - 6,7,8 తరగతుల వారికి |
| రామాయణం పై వ్రాత పరీక్ష | - 9,10 తరగతుల వారికి |
| సనాతనం క్విజ్ | - 6,7,8 తరగతుల వారికి |
| భక్తి సంకీర్తనలు | - అన్ని విభాగముల వారికి |

# సంస్కృతీ ఉత్సవ్ - 2025

# పోటీల నియమ నిబంధనలు

1. పోటీలో పాల్గొనే అభ్యర్థులందరూ 15-11-2025 తేదీ లోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలి,
2. పోటీలో పాల్గొనే ప్రతీ ఒక్కరూ తమ పూర్తి వివరాలు, మొబైల్ నెంబర్‌తో మా వెబ్‌సైట్ www.akonditrust.com లో తప్పనిసరిగా రిజిష్టర్ కావలెను.
3 . అభ్యర్థులను 6 కేటగిరీలుగా విభజించడమైనది.

| | | |
|---|---|---|
| సబ్ జూనియర్లు 1 | : | నర్సరీ నుండి 2వ తరగతి |
| సబ్ జూనియర్లు 2 | : | 3,4,5 వ తరగతి |
| జూనియర్లు 1 | : | 6,7,8 వ తరగతి |
| జూనియర్లు 2 | : | 9,10 వ తరగతులు |
| సీనియర్లు | : | ఇంటర్మీడియట్ మరియు డిప్లొమా తత్సమానమైన తరగతులు |
| సూపర్ సీనియర్స్ | : | డిగ్రీ, ఇంజనీరింగ్, పిజి తరగతుల వార్కి |

4. అభ్యర్థులందరూ ఒకటి లేదా అన్ని అంశాలలోను పాల్గొనవచ్చును.
5. ఒకటి కంటే ఎక్కువ అంశాలలో పాల్గొనే విద్యార్థులు ఏ కారణం చేతైనా రెండు అంశాలు ఒకే సారి జరుగుతుంటే వారికి నచ్చిన ఒక్క అంశంలో మాత్రమే పాల్గొనే అవకాశం ఉంటుంది. ఇది ఏ కారణం చేత జరిగినా పోటీలో పాల్గొనలేకపోవడానికి నిర్వాహకులు బాధ్యత వహించరు.
6. న్యాయనిర్ణేతలదే తుది నిర్ణయం.
7. నిర్వాహకులు అభ్యర్థులను ఎవరినైనా అనర్హులుగా ప్రకటించటానికి పూర్తి హక్కులు కలిగి వుంటారు.
8. అర్హత సాధించిన అభ్యర్థులందరికీ సర్టిఫికెట్లు ఇవ్వబడును.
9. విజేతల పేర్లు మా వెబ్ సైట్ నందు, సోషల్ మీడియా నందు ప్రకటించబడును.
10. నిర్వాహక కమిటీ ఏవిధమైన ముందస్తు సమాచారం లేకుండా నియమాలను మార్చే హక్కు కలిగి వుంటుంది.
11. అవసరమైతే మేము ద్వితీయ మరియు తుది రౌండ్లను నిర్వహిస్తాము.
12. బహుమతి ప్రదానం 01-12-2025 సోమవారం మధ్యాహ్నం 3-5 గంIIల వరకు నుండి హనుమాన్ మందిర్ ప్రాంగణము వద్ద నిర్వహింపబడును.
13. పాల్గొనే అభ్యర్థులందరికీ ప్రవేశరుసుము లేదు.
14. విద్యార్థులకు కావలసిన స్టడీ మెటీరియల్ మా వెబ్‌సైట్ www.akonditrust.com లో అందుబాటులో ఉంటుంది.
15. మా ఈ-మెయిల్ ఐడి suinbox@gmail.com
16. హెల్ప్‌లైన్ నెంబర్ 8106576555 (whatsapp మాత్రమే)

# పద్యములు

## నర్సరీ - 2వ తరగతి వరకు

**(ది.28-11-2025 శుక్రవారం ఉ.10 గంటలకు)**

- నీతి పద్యములు (సుమతీ శతకంనందలి పద్యములు ) ఎన్ని ఎక్కువ వీలైతే అన్ని ఎక్కువ కంఠస్థ చేయగలరు. భావంతో సహా చెప్పవలెను.

పరిగణాంశాలు:

- స్పష్టత, ఉచ్చారణ, స్థిరత్వం, ధారణ, పద్యముల సంఖ్య మూల్యాంకనానికి ప్రమాణాలుగా ఉంటాయి.



# భక్తి సంకీర్తనలు

## అన్ని విభాగముల వారికి

**(ది.28-11-2025 శుక్రవారం ఉ.10 గంటలకు)**

♦సోలో మరియు గ్రూప్ 2 విధానాలుగా పోటీ నిర్వహించబడుతుంది.

♦సమయ పరిమితి: 3 నుండి 5 నిమిషాలు, సినిమా పాటలు అనుమతించబడవు.

♦ఈ విజేతను నిర్ధారించడం అనేది పాడే ప్రమాణాల నాణ్యతపై ఆధారపడి ఉంటుంది. మేకప్‌పై కాదు, (అనగా దుస్తులు మరియు కేశాలంకరణ) శృతి, తాళం, లయ, సామరస్యం మొదలైనవి తీర్పు కోసం పరిగణించబడతాయి.

వయోపరిమితి మరియు విభజనలు:

♦గ్రూపుగా పోటీపడేవారు ఆ గ్రూపు నందు అధిక వయసు వారు ఏ విభాగానికి చెందుతారో ఆ విభాగానికి చెందిన గ్రూపుగానే పరిగణించబడతారు.

♦గ్రూపుగా పాల్గొనదలచినవారు కనీసం 6 మంది సభ్యులు ఉండవలెను. ఆరుగురు కన్నా తక్కువ ఉన్నవారు గ్రూపుగా పరిగణించబడరు. పోటీలో పాల్గొనేవారు వివిధ వయసుల వారికి లేదా విద్యార్థి దశలకు విభజించబడవచ్చు.

పోటీ సమయం:

పాట పాడే సమయం సాధారణంగా పరిమితంగా ఉంటుంది, సాధారణంగా 3 నుండి 5 నిమిషాలు ఉంటుంది.

పాటల ఎంపిక:

పాల్గొనేవారు భక్తి, ఆధ్యాత్మిక లేదా దైవిక అంశాలతో కూడిన పాటలను ఎంచుకోవాలి. ఈ పాటలు తెలుగు భక్తి గీతాలు లేదా ఇతర భక్తి సంగీత రూపాలు కావచ్చు.

ప్రదర్శన:

పోటీదారులు తమ ప్రదర్శనను స్పష్టంగా, స్వరంతో, మరియు భక్తిభావంతో ప్రదర్శించాలి.

న్యాయనిర్ణయం:

న్యాయనిర్ణేతలు స్వరమాధుర్యం, లయ, స్పష్టత, భక్తి భావం, మరియు ప్రదర్శన వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు.



# పురాణపాత్రలు వేషధారణ

## 3,4,5 తరగతుల వారికి

**(ది.28-11-2025 శుక్రవారం ఉ.10 గంటలకు)**

- మన పురాణములలోని ఏ పాత్రనైనా వేషముగా ధరించవచ్చును.
- వేషము ధరించిన పాత్ర గురించి చెప్పవలెను. (వ్యవధి 30సె.)

<u>పరిగణాంశాలు:</u>

ఉచ్చారణ, స్థిరత్వం, సమయపాలన.



# విచిత్ర వేషధారణ

## నర్సరీ - 2వ తరగతి వరకు

**(ది.28-11-2025 శుక్రవారం ఉ.10 గంటలకు)**

- వినూత్నమైన, అర్థవంతమైన వేషధారణతో ప్రదర్శన ఇవ్వవలెను.

**పరిగణాంశాలు:**

మేకప్, కాస్ట్యూమ్, వైవిధ్యము.



# వినుడు వినుడు రామాయణ గాథ

## 6,7,8 తరగతుల వారికి (జూనియర్స్ -1)
## 9,10 తరగతుల వారికి (జూనియర్స్ -2)

**(ది.28-11-2025 శుక్రవారం ఉ.10 గంటలకు)**

- పోటీ వేదిక వద్ద ఉన్న పాత్రలో నుండి ఒక చీటీ తీసుకోవలెను. ఆ చీటీలో వ్రాయబడిన రామాయణంలోని పాత్రలు, ప్రాంతముల ఆధారంగా అనుగుణమైన సన్నివేశమును చెప్పవలెను.

  .సన్నివేశం స్పష్టంగా ఉండాలి.

  .వ్యవధి 2 లేదా 3 నిమిషములు.

పరిగణాంశాలు:

సృజనాత్మకత, స్పష్టత, కథాంశం, ఉచ్చారణ, వాచక స్పష్టత, భావవ్యక్తీకరణ.



# రామాయణం పై వ్రాత పరీక్ష

## 9,10 తరగతుల వారికి

**(ది.28-11-2025 శుక్రవారం మ.2 గంటలకు)**

- రామాయణం నుండి 75 మార్కులకు, తెలుగు వెలుగు 25 మార్కులకు పైన పెట్టినట్లే ఇక్కడ కూడా పెట్టాలి.
- ప్రస్తుత విద్యా సంవత్సరం తెలుగు ఉపవాచకం(రామాయణం) నుండి పరీక్ష నిర్వహించబడుతుంది.
- పరీక్ష విధానం – సరైన సమాధానాన్ని OMR షీట్ లో బబ్లింగ్ చేయవలెను.
- రామాయణం గూర్చి మా వెబ్సైట్ లో "రామాయణం బిట్‌బ్యాంక్" అనే పేరుతో PDF ఫైల్ అందుబాటులో వున్నది. దానిని డౌన్లోడ్ చేసుకోవచ్చును. వ్రాత పరీక్షలో దానిని ఆధారం చేసుకునే ప్రశ్నలు అడగబడును.

పరిగణాంశాలు:

సరైన సమాధానం మాత్రమే బబ్లింగ్ చేసి పెట్టడం, బబ్లింగ్ సరిగ్గా మొత్తం సున్నా నింపడం, రెండు సమాధానాలు నింపిన యెడల అది మొత్తం కొట్టివేయబడును.



# భారతీయ విజ్ఞాన వైభవంపై వ్రాత పరీక్ష

## 6,7,8 తరగతుల వారికి

**(ది.28-11-2025 శుక్రవారం మ.2 గంటలకు)**

- భారతీయం పుస్తకం నుండి 50 మార్కులకు, 'లిపి ఎపిక్' (మొబైల్ యాప్) మహాభారతం ఆదిపర్వం నుండి, తెలుగు వెలుగు 25 మార్కులకు (తెలుగు సామెతలు, పొడుపు కథలు మొ॥వి) 'లిపి ఎపిక్ యాప్ ప్లేస్టోర్ నుండీ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
- భారతీయ విజ్ఞాన వైభవం గూర్చి మా వెబ్సైట్ లో "భారతీయం" అనే పేరుతో PDF ఫైల్ అందుబాటులో వున్నది. దానిని డౌన్లోడ్ చేసుకోవచ్చును. పరీక్ష విధానం – సరైన సమాధానాన్ని OMR షీట్ లో బబ్లింగ్ చేయవలెను.
- తెలుగు వెలుగు సాధారణ వ్రాత పరీక్షగా నిర్వహించబడును.

**పరిగణాంశాలు:**

సరైన సమాధానం మాత్రమే బబ్లింగ్ చేసి పెట్టడం, బబ్లింగ్ సరిగ్గా మొత్తం సున్నా నింపడం, రెండు సమాధానాలు నింపిన యెడల అది మొత్తం కొట్టివేయబడును.




SCAN FOR
LIPI EPIC APP

# భగవద్గీత

## అన్ని విభాగముల వారికి
**(ది.29-11-2025 శనివారం ఉ.10 గంటలకు)**

- 3 వ అధ్యాయం అన్ని శ్లోకములు, వాటి తాత్పర్యము (న్యాయ నిర్ణేతల నిర్ణయం మేరకు) చెప్పవలెను.
- అన్ని విభాగములు కలిపి ఒకే విభాగంగా పరిగణించబడును.
- శ్లోకములు వెబ్‌సైట్‌లో అందుబాటులో కలవు.

<u>పరిగణాంశాలు:</u>

ఉచ్చారణ, వ్యక్తీకరణ, స్వరస్థాయి, ధారణ, స్థిరత్వం (కాన్ఫిడెంట్).



# భగవద్గీత

## పెద్ద వారికి

**(ది.29-11-2025 శనివారం ఉ.10 గంటలకు)**

- భగవద్గీతలోని ఏ అధ్యాయమైనా అధ్యాయము పేరు మరియు సంఖ్య తెలుపుతూ వాటిలో న్యాయనిర్ణేతలు కోరిన శ్లోకము, తాత్పర్యము చెప్పవలెను.

  పరిగణాంశాలు:

  ఉచ్చారణ, వ్యక్తీకరణ, స్వరస్థాయి, ధారణ, స్థిరత్వం (కాన్ఫిడెంట్).



# సనాతనం క్విజ్ & మెమొరీ గేమ్

## 6,7,8 తరగతుల వారికి

**(ది.29-11-2025 శనివారం .11 గంటలకు)**

♦ మన వెబ్సైట్ నందు గల భారతీయం పుస్తకం నుండి 75% ప్రశ్నలు క్విజ్ పోటీలో అడగబడతాయి. మిగతా 25% ప్రశ్నలు సాధారణ విషయాలపై ఉంటాయి. మరియు జ్ఞాపకశక్తికి సంబంధించిన అంశము ఒక రౌండ్‌గా ఏర్పాటు చేయబడుతుంది.

♦ ఈ పోటీ 3 రౌండ్స్‌లో జరుగుతుంది.

♦ ప్రతి పాఠశాల నుండి 5గురు విద్యార్థులు చొప్పున ఒక టీమ్‌ను పంపించవలెను.

♦ రౌండ్ – 1: టీమ్‌లోని ప్రతి విద్యార్థికీ ఒక ప్రశ్న అడగబడుతుంది.
సమయం: 30 సె॥ పాయింట్లు: 10 ఇవ్వబడుతుంది.

♦ ఆ విద్యార్థి సమాధానం చెప్పలేకపోతే అదే టీమ్ లోని 2వ విద్యార్థికి సమాధానం చెప్పే అవకాశం ఇవ్వబడుతుంది.

♦ సమయం: 15 సె॥ పాయింట్లు: 5. 2వ విద్యార్థి కూడా సమాధానం చెప్పలేకపోతే తదుపరి టీమ్‌కు ప్రశ్న బదిలీ చేయబడుతుంది.

♦ రౌండ్ – 2: ప్రతి టీమ్‌కు 5 ప్రశ్నలు అడగబడతాయి మరియు 3 మిర్రర్ వర్డ్స్ (10 సె॥ సమయం) ఇవ్వబడతాయి. టీమ్ సభ్యులు ఎవరైనా సమాధానం చెప్పవచ్చు. 30 సె॥ సమయంలో సమాధానం చెప్పలేకపోతే ఆ ప్రశ్న తదుపరి టీమ్ కు బదిలీ చేయబడుతుంది.

♦ రౌండ్ – 3: (మెమొరీ రౌండ్) ప్రతి టీమ్ నుండి ఒక విద్యార్థి ముందుకు రావాలి.
మన ఇతిహాసములలోని పాత్రల పేర్లుతో ఆట సాగుతుంది. మొదటి అభ్యర్థి చెప్పిన పేరు కొనసాగింపుగా మరో పేరుతో 2వ అభ్యర్థి మొదటి ఇద్దరు చెప్పిన పేర్లకు కొనసాగింపుగా మరో పేరుతో 3వ అభ్యర్థి పేర్లు చెప్పాలి. ఎవరైనా పేర్లు క్రమం తప్పినా, మరచిపోయిన రౌండ్ నుంచీ తొలగించబడతారు. నిర్దేసిత సమయంలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన వారికి పాయింట్లు ఇవ్వబడతాయి.

♦ 3 రౌండ్లు పూర్తయ్యే సమయానికి సమానమైన పాయింట్లతో ఉన్న టీమ్ లకు మరొక రౌండ్ పోటీ నెగిటివ్ పాయింట్స్‌తో నిర్వహించబడుతుంది. పోటీ జరుగు సమయంలో అభ్యర్థులకు సంబంధించిన ఎవరూ ప్రాంగణములోనికి అనుమతించబడరు. న్యాయనిర్ణేతలదే తుది నిర్ణయం.



# జనగణమన పూర్తి గేయం
# (బృంద గానం)

## అన్ని విభాగముల వారికి
**(ది.29-11-2025 శనివారం మ.2 గంటలకు)**

- విజేతను నిర్ధారించడం అనేది పాడే ప్రమాణాల నాణ్యతపై ఆధారపడి ఉంటుంది. మేకప్‌పై కాదు, (అనగా దుస్తులు మరియు కేశాలంకరణ) శృతి, తాళం, లయ, సామరస్యం మొదలైనవి  తీర్పు కోసం పరిగణించబడతాయి.
- జనగణమన బృంద గాన పోటీలకు  ఒక బృందమునందు **10–15** మంది సభ్యులు ఉండవలెను. ఒక పాఠశాల నుంచి ప్రతి విభాగం నుంచి **1** గ్రూపు మాత్రమే అనుమతించబడును.



# వక్తృత్వం

## ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్, పి.జి తరగతుల వారికి

**(ది.30-11-2025 ఆదివారం ఉ.10 గంటలకు)**

- అంశం (1): రామాయణం మనకు నేర్పే సామాజిక పాఠాలు.
- అంశం (2): ఆధ్యాత్మికత లేకపోతే మనిషి జీవితం...

**పరిగణాంశాలు:**

- సమయం: 3 – 5 నిమిషములు
- మాట స్పష్టత, భాష, అంశంకి అనుగుణంగా మాట్లాడవలెను.
- ఉపన్యాసం పూర్తిగా తెలుగులో ఉండవలెను.

